

సూర్య
www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

శుక్రవారం 30 జనవరి 2026 పేజీలు 8


# రెండవ రోజు 95 నామినేషన్లు దాఖలు

## కాంగ్రెస్ 44, బిజెపి 21, బిఆర్ఎస్ 18, స్వతంత్ర అభ్యర్థులు 9,ఎంఐఎం1, సిపిఎం 1



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ డివిజన్లకు పోటీ చేసే అభ్యర్థులు రెండవ రోజు గురువారం వివిధ పార్టీలకు చెందిన 95మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నుండి 44 నామినేషన్లు, బిజెపి నుండి 21 నామినేషన్లు, బిఆర్ఎస్ నుండి 18, స్వతంత్ర అభ్యర్థులు 9 నామినేషన్లను దాఖలు చేశారు. మొత్తం నామినేషన్లు సాయంత్రం వరకు 95 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు. నామినేషన్ కేంద్రాల వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు తెలుస్తుంది. అదేవిధంగా నల్గొండ మేయర్ పీఠం కోసం కాంగ్రెస్, బిఆర్ఎస్ ఫోటా పోటీ పడుతున్నారు. కాంగ్రెస్ తొలి మేయర్ పీఠం కోసం కాంగ్రెస్ నుండి బుర్రి చైతన్య, టిఆర్ఎస్ నుండి చేకిల వసంతాలు పోటీ చేస్తున్నారు. జిల్లా రోడ్లు, భవనాలు, సినీమా ఆటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి నల్గొండ మున్సిపల్ మేయర్ పీఠం ప్రతిష్టాత్మకంగా మారింది. మంత్రి కోమటిరెడ్డి నల్గొండ మున్సిపాలిటీని నగర పాలక సంస్థగా మార్చడం తోపాటు మేయర్ పదవిని ఎలాగైనా దక్కించుకోవాలని వ్యూహాత్మక రచనలు చేస్తున్నారు. కాంగ్రెస్ మేరా అభ్యర్థిగా కోమటిరెడ్డి ప్రధాన అనుచరులలో ఒకరైన మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి సతీమణి బుర్రి చైతన్యను ప్రకటించడంతోపాటు అన్ని కార్పొరేట్ల అభ్యర్థులను ప్రకటించడం ఇప్పటికే ప్రచారాన్ని సైతం ముమ్మరం చేశారు. నల్గొండ మేయర్ పీటర్ ఎలాగైనా దక్కించుకొని తీరుతామని కోమటిరెడ్డి భీమా వ్యక్తం చేస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీకి షాప్ ఇవ్వాల ని స్థానిక బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి పట్టుదలతో ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్నారు. కార్పొరేట్ స్థానాల్లో పోటీ చేసే పార్టీ అభ్యర్థు లను సైతం ప్రకటించారు. వారి గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకొని అన్ని తానై కాంగ్రెస్ కు గట్టి పోటీని ఇచ్చేలా బిఆర్ఎస్?పార్టీ శ్రేణులను ముందుండి నడిపిస్తున్నారు. టిఆర్ఎస్ అభ్యర్థి చకిలం వసంత ను రంగంలో దించారు. స్వర్గీయ చకిలం శ్రీనివాస రావు పంతులు కుమారుడు అనిల్ కుమార్ తన సతీమణి వసంతకు మేయర్ పీఠం దక్కే విధంగా ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారు. బిజెపి సైతం జిల్లా కేంద్రంలో ఉన్న పట్టును ఆసరాగాచేసుకొని కాషాయ జెండా ఎగరవేసే ప్రయత్నం చేస్తున్నారు. గతంలో నల్గొండ మున్సిపాలిటీ చైర్మన్ పీఠాన్ని సాధించిన చరిత్ర నేపథ్యంతో పాటు పెరిగిన బిజెపి బలంపై ఆశలతో మెజార్టీ కార్పొరేట్ స్థానాలను గెలుస్తామని కమలదళం భావిస్తుంది. అయితే త్రిముఖ పోటీలో మేయర్ పీఠం ఎన్నికలలో కింగ్ మేకర్ గా బిజెపి అవతరించే అవకాశం లేకపోలేదు అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. నల్గొండలో ముస్లిం మైనార్టీ ఓట్లు, కమ్యూనిస్టులు కూడా తమ ఉనికిని చాటుకునేందుకు కార్పొరేషన్ ఎన్నికలు తమ సత్తా చాటే ప్రయత్నం చేస్తున్నారు. మేయర్పీఠం ఎన్నికల్లో కీలకంగా మారుతామని వ్యూహంతో ఆ పార్టీలు ముందుకు సాగుతున్నాయి. ఏదేమైనప్పటికీ నల్గొండ మేయర్ పీఠాన్ని దక్కించుకునేందుకు కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి పార్టీల మధ్య పోటాపోటీగా చేరికల పర్వంతో పాటు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు.

## రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన
# అత్యంత అవసరం

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో గురువారం రవాణా శాఖ ఆధ్వర్యంలో ఎన్ జి కాలేజ్ నుండి రామ్ గిరి,క్లాక్ టవర్ వరకు నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన బైక్ ర్యాలీని జిల్లా కలెక్టర్ డి చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ లు జెండా ఊపి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని, ఇది అత్యంత ఆందోళనకరమని అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన పెంపొందించడమే జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వాడాలని సూచించారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కోరారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, అధిక వేగం, మద్యం సేవించి వాహనం (మిగతావార్త 2వ పేజీలో)

# రోడ్డు భద్రత పట్ల సమాజాన్ని జాగృతం చేయాలి

- విద్యార్థులు నిరంతరం శ్రమించాలి
- నిరంతర శ్రామికుడు జాతి శ్రేయస్సుకోసం జాగృతం చేయాలి

ఎస్పీ నరసింహ



**సూర్యాపేట క్రైం, మేజర్ న్యూస్:** రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల అవగాహన కార్యక్రమాలలో భాగంగా సూర్యాపేట పట్టణానికి చెందిన ఎమ్మెస్సార్ పాఠశాల యజమాన్యం, విద్యార్థులు చేపట్టిన రోడ్డు భద్రతా కార్యక్రమం లో ప్రతి ఒక్కరూ హెల్మెట్ ,సీటు బెల్ట్,వేగ నియంత్రణ ,అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టడం చాలా మంచి ఉద్దేశమని వారిని అభినందించారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి. అంటూ రూపొందించిన పోస్టర్లను సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన, రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం లో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. (మిగతావార్త 2వ పేజీలో)

## ఎన్నికలుశాంతియుత వాతావరణంలో జరిగేలా రాజకీయ పక్షాలు సహకరించాలి



**సూర్యాపేట, మేజర్ న్యూస్:**
సూర్యాపేట జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను స్వేచ్ఛగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అన్నిరాజకీయ పక్షాలు సహకరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు.మున్సిపల్ ఎన్నికలపై గురువారం ఆయన సూర్యాపేట జిల్లా సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని తన చాంబర్లో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు.రాష్ట్ర ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 28 నుండి 30 వరకు నామినేషన్ల స్వీకరణ, 31 న నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 3 న నామినేషన్ల ఉపసంహరణ, ఫిబ్రవరి 11 న ఉదయం 7 నుండి సాయంత్రం 5 గంటల వరకు మున్సిపల్ ఎన్నికల పోలింగ్, ఫిబ్రవరి 13 న ఉదయం 8 గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతాయని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన రోజు నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి వెంటనే అమలులోకి వచ్చిందని, అందువలన రాజకీయ పార్టీలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూ.చా తప్పకుండా పాటించాలని కోరారు. శుక్రవారం నామినేషన్లకు చివరి రోజు అయినందున పెద్ద మొత్తంలో నామినేషన్లు వేసే అవకాశాలున్నందున ఆయా పార్టీల వారు వారి తరఫున నామినేషన్ కేంద్రాల వద్ద ప్రత్యేకంగా ఒక మనిషిని ఏర్పాటు చేసి నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేసుకునే విధంగా ఏర్పాటు చేయాలని కోరారు. మున్సిపల్ ఎన్నికలలో ఓటర్లు ఓటు వేసే విషయంలో ప్రభుత్వం తరఫున అవగాహన కల్పిస్తామని,అలాగే రాజకీయ పార్టీలు సైతం అవగాహన కల్పించాలని, వేసిన ఓట్లు చెల్లుబాటు అయ్యేలా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల వ్యయం ,ఎన్నికల ప్రవర్తనా నియమావళి తదితర అన్ని అంశాలపై అవగాహన కల్పిస్తామని, పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించిన తేదీలను త్వరలో ప్రకటిస్తామని, జిల్లాలో ఓట్ల లెక్కింపు కు సూర్యాపేటలోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అదనపు కలెక్టర్ కె. సీతారామరావు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా రాజకీయ పార్టీలు పాటించవలసిన నియమ నిబంధనలు, ఇతర అంశాలను తెలియజేశారు. జిల్లాలో అన్ని మున్సిపాలిటీలలో 2లక్షల 26,586 మంది ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకొనున్నారని, ఇందుకుగాను 141 వార్డులలో, 372 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 57 మంది రిటర్నింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించి శిక్షణ ఇచ్చామని, నోడల్ ఆఫీసర్లను, ఎఫ్ ఎస్ టి ,ఎస్ ఎస్ టి బృందాలన్నింటిని ఏర్పాటు చేశామని వెల్లడించారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ నామినేషన్ ఫారం లో పోలింగ్ బూత్ నంబరు ఉండాలని, ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో విశాలంగా ఉండేలా చూడాలని కోరారు.ఈ సమావేశానికి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి చక్కిలం నాగేశ్వరరావు, బిజెపి నుండి హబీబ్, బీఎస్పీ నుండి స్టాలిన్, సిపిఐ ఎం నుండి కే .గోపి ,వైఎస్ఆర్సిపి నుండి రమేష్ ,బి ఆర్ ఎస్ నుండి కరుణాకర్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ సంతోష్ కిరణ్, తదితరులు హాజరయ్యారు.

# ఎన్నికలు సవ్యంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం

**సూర్యాపేట, మేజర్ న్యూస్:** మున్సిపల్ ఎన్నికలను సవ్యంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికలపై గురువారం తన చాంబర్లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 28 నుండి నామినేషన్లను స్వీకరించడం జరుగుతున్నదని, అని మున్సిపల్ కేంద్రాలలో నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, 30 వరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని, 31న నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 3న నామినేషన్ల ఉపసంహరణ, ఫిబ్రవరి 11 పోలింగ్, ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు ఉంటుందని వెల్లడించారు. పార్టీల ఆధారంగా నిర్వహించే ఈ ఎన్నికలలో అభ్యర్థులు పాటించాల్సిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఎన్నికల ఖర్చుకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో వివరించడం జరిగిందని, అలాగే రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు పాటించాల్సిన నియమ, నిబంధనలపై వారికి వివరించినట్లు తెలిపారు. బ్యాలెట్ ద్వారా ఓటింగ్ నిర్వహించే మున్సిపల్ ఎన్నికలలోఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నోడల్ టీములను ఏర్పాటు చేయడమే కాకుండా, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి ఏర్పాటు చేశామని, ఈ బృందాలు అన్నిటికి శిక్షణ ఇచ్చామని వెల్లడించారు .జిల్లాలో 2,26,586 మంది ఓటర్లు మున్సిపల్ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు . హుజూర్నగర్, కోదాడ, నేరేడుచర్ల, సూర్యాపేట, తిరుమలగిరి మున్సిపాలిటీలలో 141 వార్డులలో 372 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశామని, ఆర్ఓ,ఏఆర్ఓలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ,అలాగే ఎన్నికల సామాగ్రి పంపిణీకి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, సూర్యాపేటలోని శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. పెయిడ్ న్యూస్,ప్రకటనలు, సోషల్ మీడియా న్యూస్ తదితర న్యూస్ పై జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, పోటీలో ఉన్న అభ్యర్థులు ముందస్తు అనుమతులు తీసుకోవాలని కోరారు. అడిషనల్ కలెక్టర్ కె. సీతారామరావు ఎన్నికల షెడ్యూల్, నామినేషన్ల సందర్భంగా పాటించాల్సిన నియమ, నిబంధనలు తదితర వివరాలను వెల్లడించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి యు. వెంకటేశ్వర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు.



# మున్సిపల్ పోలింగ్ సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ సవ్యంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్

**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** మున్సిపల్ ఎన్నికలలో భాగంగా జిల్లాలో పోలింగ్ సిబ్బంది మొదటి రాండమైజేషన్ ప్రక్రియను సవ్యంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. గురువారం తన చాంబర్లో మొదటి రాండమైజేషన్ ప్రక్రియను జిల్లా అధికారులతో నిర్వహించినఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న 6 మున్సిపాలిటీలకు 1 కార్పొరేషన్ కు అవసరమైన పోలింగ్ సిబ్బందిని కంప్యూటర్ ఆధారిత విధానంలో రాండమైజేషన్ ద్వారా ఎంపిక చేశారు. ప్రతి పోలింగ్ స్టేషన్?కు ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్ ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ , ఒక ఆఫీసర్ పోలింగ్ ఆఫీసర్ చొప్పున సిబ్బందిని కేటాయించేలా మొదటి రాండమైజేషన్ చేపట్టారు. జిల్లా మొత్తం 162 వార్డులకు గాను 475 పోలింగ్ స్టేషన్లకు అవసరమైన సిబ్బంది ఎంపిక పూర్తయినట్లు తెలిపారు. 20 శాతం రిజర్వ్ సిబ్బందిని కూడా రాండమైజేషన్?లో పొందుపరిచినట్లు చెప్పారు. ఈ విధానం పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడం జరిగిందని, ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోపాలకు ఆస్కారం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో రెండో దశ రాండమైజేషన్ నిర్వహించి, తుది స్థాయిలో పోలింగ్ సిబ్బందిని పోలింగ్ స్టేషన్లకు కేటాయించనున్నట్లు వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ర్యాండమైజేషన్ కార్యక్రమానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి ,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, ఈడీఎం దుర్గారావు హాజరయ్యారు.



# రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన అత్యంత అవసరం

(మొదటిపేజీ తరువాయి)

నడపడం, మొబైల్ ఫోన్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలని అన్నారు. ఒక్క క్షణ నిర్లక్ష్యం జీవితాంతం పశ్చాత్తాపంగా మారుతుందని హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసుల సూచనలను గౌరవిస్తూ, రహదారిపై శాసనబద్ధంగా ప్రయాణించడమే సురక్షిత జీవనానికి మార్గమని పేర్కొన్నారు. జిల్లా రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ ఎన్ . వాణి, డిటివో లావణ్య, డీఎస్పీ కొలను శివరాం రెడ్డి, ఎం వి ఐ కొండయ్య, మల్లికార్జున్ రెడ్డి, స్వప్న ,యువకులుఈ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పట్ల సమాజాన్ని జాగృతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

హెల్మెట్ ధరించడం సీటు బెల్టు పెట్టుకోవడం అతివేగాన్ని నివారించడం వంటి పోస్టర్లను విద్యార్థులతో కలిసి ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆవిష్కరించారు. విద్యార్థులు నిరంతరం శ్రమించాలని, కష్టపడి చదువుకోవాలని ఉన్నత స్థాయికి . గొప్పఆశయాలతో ముందుకు వెళ్లాలని కోరారు, నిత్యం శ్రమించే వారు జాతి శ్రేయ స్సు కోసం జాతి రక్షణ కోసం పాటుపడతారని తెలిపారు. రోడ్డు భద్రత పట్ల తల్లిదండ్రులను చుట్టుపక్కల వారిని చైతన్యవంతం చేయాలని ప్రతి ఒక్క విద్యార్థి రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ (అంబాసిడర్) గా ఉండాలని కోరారు. విద్యార్థులు రోడ్డు భద్రతను ఇంటి నుండే ప్రారంభించాలని ద్విచక్ర వాహనం పై ప్రయాణం చేసే సమయంలో తల్లిదండ్రులు హెల్మెట్ పెట్టుకునేలా తెలియ జేయాలని అన్నారు. సీట్ బెల్ట్ పెట్టుకోవడం గురించి వివరించాలని తెలిపారు. తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవ్యాలు తల్లిదండ్రులను గౌరవిస్తూ పిల్లలు వారి ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. మంచి చెడులపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఎవరినైనా వేధింపులకు గురి చేసినట్లయితే అలాంటి వారి గురించి తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని వేధింపులనుఉపేక్షించకూడదు పోలీసువారికి ఫిర్యాదుచేసి సమస్యను ఆదిలోనే అణచి వేయాలని కోరారు. పోక్సో చట్టం గురించి తెలియజేశారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను తూచా తప్పకుండా పాటించాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు ప్రమాద రహిత జిల్లాగా సూర్యాపేటను చూపించడం అందరి బాధ్యత అని కోరారు. కార్యక్రమం అనంతరం పాఠశాల విద్యార్థులు సూర్యాపేట పట్టణ ముఖ్య కూడలలో కార్యక్రమాలు నిర్వహిస్తూ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ , ధరించాలంటూ అధిక వేగం నియంత్రణ. కారు డ్రైవింగ్లో సీటు బెల్టు ధరించాలని. నియమ నిబంధన . స్టిక్కర్లను అంటిపెడుతూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంనందు ఎస్పీ నరసింహ వెంట అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆదిత్య, సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, ఎమ్మెస్సార్ పాఠశాల డైరెక్ట్ శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది , విద్యార్థులు తదితరులు ఉన్నారు

# 37 మంది అభ్యర్థుల నామినేషన్లు

**నేరేడుచర్ల మేజర్ న్యూస్:** మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 37 మంది అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని 15వార్డులకుగాను 37 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్టు మున్సిపల్ కమిషనర్ నాగరాజు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరపున 17 మంది, టిఆర్ఎస్ 11, బిజెపి 5, టిడిపి 1, ఇండిపెండెంట్ 2, గుర్తింపు పొందిన పార్టీ నుండి 1 మొత్తం 37 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసినట్టు తెలిపారు.

# నందికొండ మున్సిపాలిటీలో 33నామినేషన్లు



**నాగార్జునసాగర్, మేజర్ న్యూస్:** నందికొండ మున్సిపాలిటీలో 33నామినేషన్లు వచ్చినట్లు నందికొండ మున్సిపల్ కమిషనర్,.. ఏ అశోక్ రెడ్డి తెలిపారు. మొదటి. బుధవారం. రోజు 6 నామినేషన్ ఏయగా రెండవ రోజు గురువారము 27 నామినేషన్లు దాఖలు అయ్యాయి మొత్తం 33 నామినేషన్లు వచ్చాయి ఇందులో ఇండిపెండెంట్ లు ఇద్దరు ఉండగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 14, బి ఆర్ ఎస్ పార్టీ12 అభ్యర్థులు బిజెపి అభ్యర్థులు నలుగురు ఆమ్ ఆద్మీ పార్టీ ఒకరు నామినేషన్ దాఖలు చేసినట్టుగా తెలిపారు.

# ఎన్నికల నియమావళి, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

## డిఎస్ పి రాజశేఖర్ రాజు



మిర్యాలగూడ, మేజర్ న్యూస్: మిర్యాలగూడ మునిసిపల్ ఎన్నికల సందర్భంగా నియమావళి, నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అతిక్రమిస్తే చర్యలు తప్పవని మిర్యాలగూడ డిఎస్పి కె.రాజశేఖర్ రాజు హెచ్చరించారు. మున్సిపల్ ఎన్నికలకు గాను ఎంపిజే బిసి భవన్, అంబేద్కర్ ఎస్సీ భవన్ నామినేషన్ల స్వీకరణకంద్రాలను గురువారం పరిశీలించిన అనంతరం విలేఖరులతో అయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా పట్టణంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ముగ్గురు సీఐల పర్యవేక్షణలో 30 మంది సిబ్బంది విధులు నిర్వహి స్తున్నారని డీజే పెట్టడం, బాణాసంచా కాల్చడం నిషేధమన్నారు. పట్టణం లో 15 ప్రాంతాలను సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించామని ఆయా ప్రాంతాలలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ కేంద్రాల పరిసర ప్రాంతాలలో 100 మీటర్ల పరిధిలో నిషేధాజ్ఞలు అమలులో ఉన్నాయన్నారు. ప్రజలు, అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్, ఒన్ టౌన్ సీఐ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# సూర్య ఎఫెక్ట్

## స్పందించిన మెడికల్ అధికారులు

## ప్రైవేట్ హాస్పిటల్ ల్యాబ్ తనిఖీ...!



**మర్రిగూడ ,మేజర్ న్యూస్ :** మండలంలో ఆర్ఎంపీల హవా కొనసాగుతుంది. "హెవీడోస్ లతో ఆర్ఎంపీల హవా" "హద్దులు దాటి ట్రీట్మెంట్ చేస్తున్న వైనం" అనే కథనాలతో సూర్య దినప్రతికలో ప్రచురించిన విషయం పాఠకులకు విధితమే. దీనిపై స్పందించిన ప్రభుత్వ మెడికల్ అధికారి డాక్టర్ శాలిని ఆర్.ఎం.పి క్లినిక్ లపై దాడులు నిర్వహించారు. అనంతరం ల్యాబ్ పరీక్షల్లో వచ్చిన రిపోర్టులపై ఆమె పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్టెరా యిడ్ హెవీ డోస్ ఇంజక్షన్ వాడితే ప్రభుత్వ ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరిం చారు. నిరుపేద ప్రాంతాలనుంచి వచ్చిన ప్రజలను మోసగించి వైద్యం చేస్తే చట్టబకరం చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆర్ఎంపీ వైద్యులకు సర్జరీ చేసే అధికారం లేదని అటువంటి సమాచారం వస్తే కేసులు నమోదు చేస్తామని ఆమె హెచ్చరించారు. ఆయా గ్రామాలఅమాయకులను ప్రజలను మోసంచేస్తే ప్రభుత్వ ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని ప్రైవేట్ దావకానాలకు హెచ్చరించారు. అధిక మోతాదులో స్టెరాయిడ్ ఇంజక్షన్ టాబ్లెట్వాడితే కచ్చితంగాచర్యలు ఉంటా యని ప్రభుత్వ మెడికల్ అధికారి డాక్టర్ శాలిని హెచ్చరించారు.

# నేటితో ముగియనున్న గడువు..రెండో రోజు 452 నామినేషన్లు దాఖలు





### పేట కాంగ్రెస్ లో అసలు ఏం జరుగుతోంది..?
### హైదరాబాద్ లో శ్రేణులతో మాజీ మంత్రి సమావేశం
### కాంగ్రెస్ లో ఇంకా తేలని టికెట్ల లొల్లి ..ఆశావాహుల్లో టెన్షన్

**సూర్యాపేట ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో నామినేషన్ల ఘట్టం రెండో రోజుకు చేరుకుంది. గురువారం నామినేషన్ల సందడి అన్ని మున్సిపాలిటీల్లో కనిపించింది. సూర్యాపేట, హుజూర్నగర్ కోదాడ, తిరుమలగిరి, నేరేడుచర్ల మున్సిపాలిటీల్లో 141 వార్డులకు గాను గురువారం 452 నామినేషన్లు బరిలో నిలిచే అభ్యర్థులు దాఖలు చేశారు. శుక్రవారం తో నామినేషన్ల ఘట్టం ముగియనుంది. శుక్రవారం నామినేషన్లు భారీ ఎత్తున దాఖలు కానున్నాయి.కొంతమంది సెంటిమెంట్తో శుక్రవారంవేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఇంకా కొంతమంది పార్టీల నుంచి టికెట్లు క్లారిటీ తీసుకొని వేయాలన్న ఆలోచనలో ఉన్నట్లు సమాచారం లేకుంటే నామినేషన్లు వేయకుండా డ్రాప్ అయ్యేందుకు సిద్ధంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. నేరేడుచర్ల 37, తిరు మలగిరి 58, కోదాడ 50, సూర్యాపేట 243, హుజూర్నగర్ 64 నామినేషన్లు దాఖలు అయ్యాయి. టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, బీఎస్పీ పార్టీల నుంచి ఆశా వాహులు నామినేషన్లు దాఖలు చేశారు. నేటితో నామినేషన్ల గడువు ముగియనుంది .

హైదరాబాద్ తరలిన బిఆర్ఎస్ శ్రేణులు..

మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి పిలుపుతో సూర్యాపేట జిల్లా కేంద్రంలో పాటు పలుమునిసిపాలిటీలకు చెందిన నేతలు హైదరాబాద్ తరలిపోయారు. ఎలాగైనా సూర్యాపేట,నల్గొండ, కోదాడ, దేవరకొండ, మిర్యాలగూడమున్సిపాలిటీ పీఠాలను కైవసం చేసుకునేలా నేతలకు దిశానిర్దేశం చేశారు.అంతేకాకుండా గెలుపు గుర్రాలకు టికెట్లుఇచ్చి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అంతేకానీ ఓటమికి కారణం కావద్దని సూచించారు. సూర్యాపేట కాంగ్రెస్ లో వర్గ వి వేదాలతో టిఆర్ఎస్ కు కలిసొచ్చే అవకాశం ఉన్నట్లు పలువురు అభిప్రాయపడుతున్నారు.

**పేట కాంగ్రెస్ లో తేలని టికెట్ల పంచాయతీ ..**

పేట కాంగ్రెస్ లో టికెట్ల పంచాయతీ ఇంకా తేలలేదు. సూర్యాపేట కాంగ్రెస్ లో ఆశావాహుల్లో టికెట్ల టెన్షన్ పట్టుకుంది. ఒక్కో వార్డులో ఇద్దరి నుంచి ఐదుగురు వరకు కాంగ్రెస్ నుంచి నామినేషన్లు వేయడం గమనార్హం.ఇదిలా ఉంటే ఇప్పటివరకు కాంగ్రెస్ కు చెందిన దివంగత నేత మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి తనయుడు ఏ ఐ సీసీ సభ్యులు సర్వోత్తమ రెడ్డి, టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి వర్గాల్లో కూడా ఎవరికి టికెట్ వస్తుందో ఎవరికి రాదో అంతు చిక్కడం లేదు. పటేల్ రమేష్ రెడ్డి, సర్వోత్తమ్ రెడ్డిలు ఇప్పటివరకు వార్డుల్లో కౌన్సిలర్ టికెట్ తమకే వస్తుందని కూడా గట్టిగా చెప్పకపోవడంతో ఆశావాహుల్లో టెన్షన్ మొదలైంది. శుక్రవారంతో గడువు ముగియను ఉండడంతో ఎవరికి బీఫామ్ వస్తుందో ఎవరికి బీఫాం రాదో అన్న ఆందోళన నెలకొంది.గత కొద్ది రోజుల క్రితం పేట మున్సిపల్ చైర్మన్ రేసులో సూర్యాపేట మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పేరు తెరపైకి వచ్చింది. గత రెండు మూడు రోజులుగా పట్టణంలోనివైశ్య సామాజిక వర్గానికి చెందిన సివిల్ కాంట్రాక్టర్లక్ష్యాది కి ఇవ్వాలని కాంగ్రెస్ లో నీ రెండు వర్గాలకు చెందిన వారు భావిస్తున్నట్లు సమాచారం. మరో వర్గం లక్ష్యాదినీ కాదని ఇంకా వేరే వారికి ఇస్తే బాగుంటుందని సూచిస్తున్నారు. ఇంతకీ కాంగ్రెస్ నుంచి మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ఎవరు అన్నది శుక్రవారంతో తేలనందనీ పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. కానీ కాంగ్రెస్ లో రోజు రోజుకు జరుగుతున్న విభేదాలు చూస్తుంటే చైర్మన్ పీఠం చేజారేలా ఉందని కాంగ్రెస్ చెందిన వారే గుసగుసలాడుతున్నారు. ఇదంతా టీఆర్ఎస్ కు కలిసి వస్తుందని పలువురు బాహాటంగా చర్చిస్తున్నారు

# హాలియా మున్సిపాలిటీలో 40 నామినేషన్లు





**హాలియా మేజర్ న్యూస్:** నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియాలో రెండవ సాధారణ ఎలక్షన్స్ మున్సిపాలిటీలు మరియు మున్సిపల్ కార్పొరేషన్ 2026లకు సంబంధించి నామినేషన్ హాలియా మున్సిపల్ అభ్యర్థుల వివరాలు,ఒకటో వార్డులో 4, రెండు లో 3, మూడో వార్డులో 3,నాలుగో వార్డులో 5,ఆరో వార్డులో 4,ఏడో వార్డులో 2,ఎనిమిదో వార్డులో 4, 9వ వార్డులో 3,పదో వార్డులో2,11వ వార్డులో 2,12వ వార్డులో 5, కాంగ్రెస్19, బి ఆర్ఎస్13, బిజెపి2 ఇండిపెండెంట్ 6, హాలియా మున్సిపాలిటీలో మొత్తం 40 నామినేషన్లు వేశారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి
## ఎంపీఓ సందీప్ కుమార్



**తుంగతుర్తి, మేజర్ న్యూస్:** క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఎంపీ ఓ సందీప్ కుమార్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో సీఎం కప్ క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.క్రీడాకారులు మండల స్థాయిలో జరిగే పోటీలలో ప్రతిభ కనబరిచి జిల్లా రాష్ట్రస్థాయిలో రాణించాలన్నారు. ఎంఈఓ బోయిని లింగయ్య వాలీబాల్ ప్రారంభించగా, స్థానిక సర్పంచ్ సాయిబాబా కోకోను ప్రారంభించినారు. కార్యక్రమంలో ఇన్చార్జి ఉపాధ్యాయులు గుజ్జ భాస్కర్, పి డి యాకయ్య, ఉపాధ్యాయులు సహదేవ్, రాజు, రాజన్న కృష్ణవేణి నవీన్, విద్యార్థులు పాల్గొన్నారు.ద

# కేసీఆర్‌కు సిట్ నోటీసు ఇవ్వడం తెలంగాణాను అవమాన పరచడమే

### బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థుల ప్రకటన
### మాజీ ఎంపీ బడుగుల, మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** తెలంగాణ ఉద్యమ రథసారధి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ పేరుతో నోటీసులు జారీ చేయడం తెలంగాణాను అవమానపరచడమేనని మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావులు అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణం రెడ్డి కాలనీ బీఆర్ఎస్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణాకు పేరు ప్రతిష్టలు తీసుకొచ్చిన మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ కు సిట్ విచారణ పేరుతో ఫోన్ ట్యాపింగ్ విషయంపై నోటీసులు జారీ చేసి మున్సిపల్ ఎన్నికలవేళ ప్రజల దృష్టిని మరల్చేందుకే ఈ నోటీసులని ఆరోపించారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అటకెక్కాయని, 420 హామీలు అమలుకు నోచుకోలేదని, వీటిలో బాలికలకు స్కూటీలు, కళ్యాణలక్ష్మీ తులంబంగారం, వృద్ధాప్య పింఛన్ల పెంపు ఊసే లేదన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు.అనంతరం 32మందిఅభ్యర్థులతో మున్సిపల్ ఎన్నికల జాబితాను విడుదల చేశారు. మిర్యాలగూడ మునిసిపల్ ఎన్నికల్లో సిపిఎం 5వార్డులు అడుగుతున్నారని పొత్తు ఖరారు అయిన తర్వాత 16 వార్డులకు అభ్యర్థులను ప్రకటిస్తామన్నారు. సమావేశంలో నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, దుర్గంపూడి నారాయణరెడ్డి, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి అన్నభీమోజు నాగార్జునచారి, యడవెల్లి శ్రీనివాస్ రెడ్డిరాంబో, వీరకోటిరెడ్డి, పాలుట్ల బాబయ్య, కట్టా మల్లేష్ గౌడ్, బాలాజీనాయక్, మగ్దుంపాషా, మాజీద్, ఇలియాస్, నల్లమోతు సిద్ధార్థ, కోల రామస్వామి, సోము సైదిరెడ్డి ఉన్నారు.

# వరాల తల్లి వచ్చింది..గద్దెనెక్కిన సమ్మక్క

**-పులిగుట్ట నుంచి చిన్న మేడారం చేరుకున్న సమ్మక్క**

**-కొలువు దీరిన వనదేవతలకు కోటొక్క మొక్కులు**

**-వనదేవతలను దర్శించుకున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య**



రాజపేట,మేజర్ న్యూస్ : మండలంలోని చిన్న మేడారం సమ్మక్క నామ స్మరణతో మార్మోగింది. వేలాది భక్తుల ఎదురుచూపులకు తెర దించుతూ పులిగుట్ట పై కుంకుమ భరణి రూపంలో ఉన్న సమ్మక్కని డప్పు వాయిద్యాలు, శివసత్తుల పూనకాలతో అమ్మవారిని గద్దెపై ప్రతిష్టించారు. సమ్మక్క వచ్చే మార్గంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు పట్టిష్ట భద్రత ఏర్పాటు చేశారు. మరోవైపు చిన్న మేడారం గద్దెల వద్ద భక్తుల తాకిడిని పోలీసులు నిలువరించే ప్రయత్నం చేశారు. వన దేవతలను దర్శించుకోవడానికి భక్తులు భారీ సంఖ్యలో హాజరై తమ మొక్కులు చెల్లించుకున్నారు. గురువారం సాయంత్రం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వనదేవతలను దర్శించుకుని, నిలువెత్తు బంగారం సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న మేడారం ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చిన్న మేడారంకు ప్రత్యేక నిధులు కేటాయించి అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పెంటయ్య గౌడ్, జిల్లా నాయకులు పాండవుల భాను ప్రకాష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యాదగిరిగుట్ట రూరల్ సీఐ శంకర్ గౌడ్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు, వాహనాల రద్దీ నియంత్రణకు ట్రాఫిక్ సీఐ ఎలగొండ కృష్ణ వాహనాల రద్దీని క్రమబద్ధీకరించారు.

# ఆశావాహుల్లో గుబులు..టికెట్ వస్తుందో రాదో ఆందోళన

### రెండో రోజు 67 నామినేషన్ దాఖలు
### పోలింగ్ స్టేషన్లను సందర్శించిన డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి



**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** ఇప్పటివరకు ఎన్నికలు, ఎప్పుడు వస్తాయో అని ఆసక్తిగా ఎదురుచూసిన అభ్యర్థులు ఆనందంలో మునిగి ఉన్నారు కానీ వార్డుల వారీగా జరిగిన సర్వేలో అభ్యర్థుల పనితీరును గమనించిన పార్టీ అధినాయకత్వం బి ఫారం ఇచ్చే విషయంలో కొంత స్తబ్దత ఏర్పడటం వల్ల ఆశవాహుల్లో ఆందోళన నెలకొన్నది ఎంతో కాలం నుంచి మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేయాలని తపన ఉన్న అభ్యర్థులు నిరాశకు గురికాక తప్పడం లేదు ఒకపక్క అధికార కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో మున్సిపాలిటీని కైవసం చేసుకునేందుకు స్థానిక మంత్రి కసరత్తు మొదలుపెట్టారు మరోవైపు ప్రతిపక్ష పార్టీ బీ ఆర్ఎస్ కూడా అన్ని వార్డులలో అభ్యర్థు లను పోటీ చేయించేందుకు శ్రీకారం చుట్టింది అధికార పార్టీలో పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య విపరీతంగా ఉండడం వల్ల ఆశావాహులు నిరాశ నెలకొన్నది హుజూర్ నగర్ మున్సిపాలిటీలో మొత్తం 28 వార్డులు ఉండగా పూర్తిస్థాయిలో కైవసం చేసుకునేందుకు అధికార పార్టీ నిమగ్నమైంది మొదటి నుంచి కౌన్సిల్ బరిలో ఉండాలని ఎంతో ఆశతో ఉన్న అభ్యర్థులకు మొండి చేయి చూపించే పరిస్థితి ఏర్పడుతుందని అభ్యర్థుల నోట విమర్శలు ఆరోపణలు వినిపిస్తున్నాయి మొదటి నుంచి పార్టీ కోసం పనిచేసిన మాకు టికెట్ వస్తుందో రాదు అనే సంధింగ్ లో అభ్యర్థులు ఉన్నారు రెండవ రోజు మున్సిపాలిటీలో 67 నామినేషన్లు దాఖలు అయినాయి పోలింగ్ కేంద్రాలను కోదాడ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి హుజూర్ నగర్ సిఐ చరమందరాజు ఎస్సై మోహన్ బాబులు సందర్శించి నామినేషన్ పనితీరును పరిశీలించారు ఏదేమైనా అప్పటికి ఆశావాహుల్లో ఆందోళన మాత్రం తప్పటం లేదు చివరికి అనుకున్నవారికి టికెట్ వస్తుందో నమ్ముకున్న వారికి న్యాయం జరుగుతుందో వేచి చూడక తప్పదు

# బడుగు బలహీన వర్గాల గ్రామాలలో అభివృద్ధే లక్ష్యం



**తుర్కపల్లి , మేజర్ న్యూస్ః** బడుగుబలహీన వర్గాల గ్రామాలలో అభివృద్ధి పనులు తనలక్ష్యమని,గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వంపెద్దపీట వేస్తుందని, గ్రామాల పార్టీలో కచ్చితంగా సహకరించి అభివృద్ధి చేసుకోవాలని,ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.గురువారం తుర్కపల్లి మండల పెద్ద తండా, ధర్మారం గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్నారు. అనంతరం చిన్న లక్ష్మాపురం గ్రామంలో 5 లక్షల వ్యయంతో అంగన్వాడి కేంద్ర నూతన భవనానికి, 25.50 లక్షలతో సిసి రోడ్డు, అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు , 5 లక్షల వ్యయంతో ఎస్టీ కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం రాష్ట్రంలోనే ఆలేరు అగ్రస్థానంలో ఉందని అన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. గ్రామాల్లో సిసిరోడ్లు అంగన్వాడీ కేంద్రాలులేవని అందుకు ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను సిసి రోడ్లను అండర్ డ్రైనేజీ పనుల నిర్మాణానికి నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలని, గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, సర్పంచులు కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, ధనావత్ రజిని, ధనావత్ విజయ, రాజారాం నాయక్, జేరుపోతుల కరుణాకర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కాంగ్రెస్ ధనావత్ శంకర్ నాయక్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ,ఎంపీఓ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు తుమ్మల మమత తిరుపతిరెడ్డి ,మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి పలుగుల శ్రీనివాసు, ఓబిసి జిల్లా కో ఆర్డినేటర్డే దేవరుప్పల ఐలయ్య ,మండల ఉపాధ్యక్షుడు పనిగట్ల సుదర్శన్ గౌడ్, నాయకులు గడ్డమీది నిఖిల్ గౌడ్, ఎరుకల వెంకటేష్ గౌడ్ ,రామగొని శ్రీరామ్మూర్తి గౌడ్ ,బాలు యాదవ్ ఉపసర్పంచ్ పార్వతీ చిన్న నాయక్, వార్డు సభ్యులు సునీత నవీన్ రెడ్డి, నరేష్ నాయక్, సరిత రమేష్, ఓర్సు రాములు ,నాయకులు మోత్కుపల్లి రవి, నరేష్ నాయక్, జయేందర్, రాజశేఖర్ రెడ్డి ,నరికే సత్యారావు, పులిగిల్ల విష్ణు ,ప్రభాకర్ పాల్గొన్నారు.

# పులి సంచారం, భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు



**తుర్కపల్లి , మేజర్ న్యూస్ః** తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామ ఫారెస్ట్ లో కనిపించిన పులి గురువారం ఉదయం తిరుమలాపురం గ్రామం మీదుగా కొండా పూర్ వరకు వెళ్లినట్లు గ్రామస్తులు తెలిపిన సమాచారం ప్రకారం ఫారెస్ట్ అధికారులు పరిశీలించి పెద్దపులి అడుగులను నిర్ధారించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమేష్ నాయక్ మాట్లాడుతూ గత రెండు రోజులుగా దత్తాయి పల్లి గ్రామ శివారులోని ఫారెస్ట్ లో పులి పట్టుకోవడానికి టైగర్ మానిటరింగ్ టీం తో అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు .గురువారం ఉదయం పులి, తిరుమలపురం గ్రామ శివారు ప్రాంతం నుండి కొండాపూర్ గ్రామం శివారు ప్రాంతం వరకు వెళ్లినట్లు గ్రామస్తులు తెలిపిన సమాచారం ప్రకారం సంఘటన స్థలానికి వెళ్లి పెద్దపులి అడుగులను గుర్తించి నిర్ధారించినట్లు తెలిపారు. తిరిగి దత్తాయ పల్లికి వస్తుందో లేదో, లేకుంటే సిద్దిపేట జిల్లా జగదేవ్పూర్ మండలం పీర్లపల్లి గ్రామ శివారులోని అతిపెద్ద ఫారెస్ట్ లోకి వెళ్తుందో అనే అనుమానంగా ఉందని తెలిపారు. ఆవులు మృతి చెందిన స్థలంలో ఆవుల కళేబరాలు ఉండడంతో పులి అక్కడికి వచ్చే అవకాశం ఉందని, వేచి చూస్తున్నట్లు తెలిపారు. తుర్కపల్లి మండలంలోని తిరుమలపురం, కొండాపురం, వీరారెడ్డిపల్లి, శ్రీనివాసపురం, వాసాలమర్రి గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాత్రి 7 దాటిన తరువాత బయటకు రావద్దని, వ్యవసాయ బావుల వద్ద ఉన్న పశువులను, మేకలను ఇంటి వద్దకు తీసుకొని వచ్చి కట్టేసుకోవాలని అన్నారు .ఎట్టి పరిస్థితుల్లో రాత్రి సమయంలో ఒంటరిగా అడవిలోకి, ఊరి బయటకు రావద్దని, గుంపులుగా రావాలని, టైగర్ మానిటరింగ్ టీం అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్టు తెలిపారు. ప్రజలు ఎవరు అధైర్య పడవద్దని, అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ శాలిని, బీట్ ఆఫీసర్లు మల్లేశం, శ్రీనివాస్, టైగర్ మానిటరింగ్ టీం సభ్యులు, పాల్గొన్నారు.

# మల్లయ్య యాదవ్ పై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసిన పోలీసులు

**నిరసనగా పోలీస్ స్టేషన్‌ను ముట్టడించిన బిఆర్ఎస్ శ్రేణులు**

**పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత**



**కోదాడ, మేజర్ న్యూస్ః** పోలీసు యాక్ట్ అమల్లో ఉండగా ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపినందుకు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నోటీసులు ఇచ్చిన పోలీసులు గురువారం పట్టణ పోలీస్ స్టేషన్లో పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ పార్టీ శ్రేణులతో కలిసిర్యాలీగావచ్చి పోలీస్ స్టేషను ముట్టడించారు. స్టేషన్ ముందు బైఠాయించి ఆందోళన చేసిన వారు ఒక్కసారిగా స్టేషన్లోకి చొచ్చుకొని రావడం తో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. ఆ దశలో పట్టణ సీఐ శంకర్ నాయక్ కు మల్లయ్య యాదవ్ కు వాగ్వాదం జరిగింది. డీఎస్పీ శ్రీనివాసరెడ్డి జోక్యం చేసుకొని మల్లయాదవకు పార్టీ శ్రేణులకు నచ్చజెప్పి స్టేషన్ నుండి బయటకు పంపించారు. అనంతరం బస్టాండ్ వద్ద ఉన్న గాంధీ విగ్రహం నికి వినతిపత్రాన్ని అందజేసి రోడ్డుపై బేటాయించి నిరసన తెలిపారు. అనంతరం మాట్లాడుతూ పోలీసులు అధికారపార్టీకి తొత్తులుగా మారారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అక్రమ కేసులకు భయపడేది లేదని ఎన్ని కేసులు పెట్టినా న్యాయపరంగా ఎదుర్కొంటానని అన్నారు.

**కేసీఆర్ కునోటీసులు ఇవ్వడంపై ఖండన..**

ఫోన్ టాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని మల్ల యాదవ్ తీవ్రంగా ఖండించారు. తన ప్రాణాలను అడ్డంపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి దేశంలోనే నెంబర్ వన్గా తీర్చిదిద్దిన కెసిఆర్ కే నోటీసులు ఇవ్వడం తెలంగాణ ప్రజలను అవమానించినట్లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సుంకర అజయ్ కుమార్ పట్టణ అధ్యక్షుడు ఎస్.కె నయన్ తో పాటు పెద్ద ఎత్తున బారాస శ్రేణులు పాల్గొన్నారు.

# 19 వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన కృష్ణగౌడ్



**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా వల్లపు దాసు కృష్ణ గౌడ్ గురువారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు షేక్ సైదా తో కలిసి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నియోజకవర్గం లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులను చేపడుతున్నారని అన్నారు. తనను వార్డు కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# నామినేషన్లు వేసిన కౌన్సిలర్ అభ్యర్థులు



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్ః**సూర్యాపేట మున్సిపాలిటీలో గురువారం పలు పార్టీలకు చెందిన కౌన్సిలర్ అభ్యర్థులు నామి నేషన్ లో దాఖలాలు చేశారు. నామినేషన్ వేసిన వాళ్ళు, 36వ వార్డు కాంగ్రెస్ పార్టీ కల్లూరి దివ్య జ్యోతి మురళీకృష్ణ, 13వ వార్డు కాంగ్రెస్ పార్టీ భూఖ్య కౌశల్య, 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఎడ్ల గంగాభవాని, 30వ వార్డు టిఆర్ఎస్ పార్టీ ఎలుగురి నాగమణి, 46 వార్డు బిఆర్ఎస్ పార్టీ బావ్ సింగ్ సంధ్య, 33 వ వార్డు కాంగ్రెస్ పార్టీ డాక్టర్ ఊర రామ్మూర్తి, 46 వార్డు కాంగ్రెస్ పార్టీ డాక్టర్ ఊర గాయత్రి, 4వ వార్డు కాంగ్రెస్ పార్టీ నుండి ధరావత్ రాధిక, నాగు నాయక్, 25వ వార్డు కాంగ్రెస్ పార్టీ కోడి శిరీష శివ, 45వ వార్డు బిఆర్ఎస్ పార్టీ నుండి గండూరి పావని కృపాకర్, జమ్మిగట్ట 20 వార్డు నుండి బిఆర్ఎస్ పార్టీ తరపున షేక్ ఫాతిమా,17 వ వార్డు బిజెపి పార్టీ నుండి కుంచం మహేశ్వరి సురేష్ 23వ వార్డు బిఆర్ఎస్ పార్టీ నుండి స్పందన, కిరణ్, తదితరులు నామినేషన్లు దాఖలు చేశారు. .

# సర్పంచ్‌ని సన్మానించిన పూర్వ విద్యార్థి బృందం



**రామన్నపేట,మేజర్ న్యూస్:**యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం యువ సర్పంచ్ గర్దాస్ విక్రమ్ ను తన తండ్రి తోపాటు విద్యని అభ్యసించిన 1977/78 పూర్వ విద్యార్థుల బ్యాచ్ శాలువతో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ మా స్నేహితుడి కుమారుడు అతి చిన్న వయసులో సర్పంచ్ పదవిలో ప్రజల మన్ననలు పొంది అధిరోహించడం చాలా ఆనంద దాయకమని ఆ భగవంతుడు అంచలంచలుగా రాజకీయ భవిష్యత్తును ఇవ్వాలని సందర్భంగా అన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు, మల్లం ఆగయ్య ,మందడి విద్యాసాగర్ రెడ్డి, ఉపాధ్యాయులు శివగల్లా నరసింహ, రిటైర్డ్ ఉపాధ్యాయులు శ్రీపాద చంద్రశేఖర్, అమీరుద్దీన్, నల్లగోపాల్ ,గర్దాసు దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ వైద్యాధికారికి ఘనంగా సన్మానం




**చింతపల్లి మేజర్ న్యూస్ః** నల్గొండ జిల్లా ఉత్తమ వైద్యధికారి గా అవార్డు అందుకున్న డాక్టర్. దీపక్ నీ గోడకొండ్ల మాజీ ఎంపీటీసీ మజాహార్ అలీ బేగ్ పాషా శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమం లో మంథన గౌరెల్లి తండా ఉపసర్పంచ్ మున్నా, గొడకొండ్ల వార్డుమెంబెర్ కనకా చారీ, కాంగ్రెస్ నాయకులు అజర్ ఆలీ, జైపాల్, ఇశ్రాఫ్,మహముద్, నర్సింహా ఉన్నారు.

# నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్



సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్ః సమాచార హక్కు ప్రజా చైతన్య సమితి (ఎస్ హెచ్ పి సి ఎస్) నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ ఆవిష్కరించారు. అనం తరం జిల్లా ఎస్పీ నరసింహ క్యాలెండర్లు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ విపూరి సుదర్శన్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మిర్యాల చంద్రశేఖర్ రెడ్డి, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మద్ది ఉపేందర్ రెడ్డి, జిల్లా కోశాధికారి తల్లాడ కృష్ణ మూర్తి, తుంగతుర్తి నియోజకవర్గం కన్వీనర్ సోమయ్య, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు గుండాల ఉపేందర్, జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ రౌతు లింగారావు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ కరాటే సయ్యద్, జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా సహాయ కార్యదర్శులు బత్తుల దశరథ, సూర్యాపేట పట్టణ కోశాధికారి ముద్ద బిక్షపతి జిల్లా సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు అతిక్రమించవద్దు

## నామినేషన్లు వేసే అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు పాటించాలి:సిఐ చరమంద రాజు

**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధిలో గల హుజూర్ నగర్ మున్సిపాలిటీ మరియు నేరేడుచర్ల మున్సిపాలిటీ ఎలక్షన్ నిమిత్తం గురువారం సీఐ చరమంద రాజు విజ్ఞప్తిచేస్తున్నారు.నామినేషన్ సెంటర్ వద్ద నామినేషన్ వేయి అభ్యర్థులు మాత్రమే సెంటర్ కి రావాలి అతనితో పాటుగా మరో ఇద్దరికి మాత్రమే లోపలికి అనుమతి కలదు.నామినేషన్ సెంటర్ నుండి 100 మీటర్ల దూరంలో అభ్యర్థులు తమ వాహనాలను నిలుపుదల చేసుకొని లోపలికి రావలెను.నామినేషన్ అభ్యర్థులు వారి నామినేషన్ పత్రాలను అందులో గల లోపాలను సెంటర్ వద్ద గల హెల్ప్ డెస్క్ ద్వారా సరిచూసుకోగలరు. నామినేషన్కు వచ్చే అభ్యర్థులు వారిపై ఎలాంటి పార్టీ గుర్తులు జెండాలు కండువాలు ధరించి లోపలికి రాకూడదుసూర్యాపేట జిల్లాలో జిల్లా వ్యాప్తంగా మున్సిపాలిటీ ఎన్నికలు జరుగుతున్నందున నామినేషన్ కొచ్చే అభ్యర్థులు గుంపులు గుంపులుగా సెంటర్ వద్దకు రాకూడదు.జిల్లాలో 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉన్నందున గుంపులు గుంపులుగా గుమికూడి ఉండకూడదు అభ్యర్థులు ఎలాంటి అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహించరాదు. బైకులతో, లేదా కారులతో ఏదైనార్యాలీ నిర్వహించాలనుకుంటే ముందుగా రిటర్నింగ్ అధికారి వద్ద తగిన అనుమతి పొంది ర్యాలీ తీసుకోవాలి అనుమతి లేకుండా ఎ లాంటి ర్యాలీలు నిర్వహించకూడదు.నామినేషన్ సెంటర్ వద్ద 144 సెక్షన్ ఉన్నందున సెంటర్ వద్ద, చుట్టుపక్కల గుమికూడి ఉండకూడదు నామినేషన్ వేసే అభ్యర్థులు లోపలికి వచ్చేటప్పుడు సెల్ ఫోన్లు నామినేషన్ సెం టర్ లోనికి అనుమతి లేదు. ఏదైనా ఊరేగింపు ర్యాలీలకు డీజే సౌండ్ సిస్టం లకు అనుమతి లేదు.అనుమానిత వ్యక్తులైన సస్పెక్ట్ లను, రౌడీలను, కేడీలను, డిసిలను మరియు ట్రబుల్ మంగర్స్ లను అందరిని మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా మరియు శాంతియుతంగా జరగటం కోసం ముందస్తుగా బైండోవర్ చేయబడును.మున్సిపల్ ఎన్నికల సందర్భంలో ఒకరిపై మరొకరు వాట్సాప్ మరియు సోషల్ మీడియా ద్వారా అసత్య ఆరోపణలు చేసిన లేదా వాటిని వేరే వారికి పంపిన, అట్టి అసత్య ఆరోపణలు వాటిని ప్రోత్సహించిన వారిపై చట్ట రీత్యాచార్యులు తీసుకొని బడున?న్నారు.



## పర్యావరణ కాలుష్యం- పరిష్కార మార్గాలు చిత్రలేఖనం పోటీలు




కొండమల్లేపల్లి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలో జరిగిన ప్రతిభా పాటవ పోటీలలో భాగంగా పర్యావరణ కాలుష్యం- పరిష్కార మార్గాలు అనే చిత్ర లేఖనం పోటీలో కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీక్రాంతి జూనియర్ కళాశాలలో చదువుతున్న నర్ర శ్రావణి (బైపీసీ ప్రథమ సంవత్సరం) అనే విద్యార్థిని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం పొందడంతో కళాశాల యజమాన్యం విద్యార్థినిని సన్మానించి ప్రోత్సహించారు.విద్యార్థులు తమలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసినప్పుడే వారికి సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని శ్రీక్రాంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గుంటోజు ఆంజనేయులు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీలలో పాల్గొన్న విద్యార్థిని ప్రథమ స్థానం పొందడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో శ్రీక్రాంతి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దుండిగళ్ళ అశోక్, ఏవో ఎర్రమాద గోవర్ధన్ రెడ్డి , లిఖిత, చిన్నా నాయక్, శేఖర్, నరేంద్రచారి, నాగయ్య, బచ్చయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయి..

### శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి:ఎంపీడీవో వేద రక్షిత



**కనగల్, మేజర్ న్యూస్:** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని కనగల్ ఎంపీడీవో వేద రక్షిత అన్నారు. గురువారం సీఎం కప్ అటల్ పోటీలో భాగంగా కనగల్ హైస్కూల్లో మండల స్థాయి ఆటల పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు, క్రీడల్లో ప్రతిభ కనబరచాలన్నారు. క్రీడల్లో మంచి ప్రతిభను కనబరిస్తే మండల స్థాయి నుంచి, నియోజకవర్గస్థాయి, జిల్లాస్థాయికి ఎంపిక చేస్తామన్నారు. దీంతో బహుమతులను ప్రధానం చేసుకుంటూ సర్టిఫికెట్లను ఇస్తామన్నారు. వాలీబాల్, కబడ్డీ, కోకో, అథ్లెటిక్స్ విభాగంలో ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మంచి ఆటలు ఆడి ఆయా పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. తాసిల్దార్ పద్మ మాట్లాడుతూ క్రీడల ద్వారా పొందిన సర్టిఫికెట్లు విద్య, ఉద్యోగ రిజర్వేషన్లకు ప్రత్యేకంగా కోటా ఉంటుందన్నారు. అనంతరం పీఈటీల బృందం కుంభం నర్సిరెడ్డి కొనసాగించారు.స్థానిక సర్పంచ్ నర్సింగ్ మురళీధర్ గౌడ్ సుమారుగా 250 మంది విద్యార్థులకు భోజన సౌకర్యాలని ఏర్పాటు చేశారు. విద్యా దశలోనే అన్ని ఆటల్లో ప్రతి విద్యార్థి పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి పద్మ ప్రధానోపాధ్యాయురాలు సృజన, ఉపాధ్యాయులు ఆరూరు జానయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు సర్పంచ్ మురళీధర్ గౌడ్ స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు అక్కడి రోగులను పరామర్శిస్తూ, వైద్యాధికారి రామకృష్ణను రోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ అందుబాటులో ఉంటూ వైద్య సేవలను అంది ఇవ్వాలని కోరారు.

## శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఎంపీటీసీ

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** నార్కట్ పల్లి మండలంలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన చోల్లేటి వెంకటచారి అనారోగ్య కారణంగా మృతదేహాన్ని సందర్శించి వారి పార్థివ దేహానికి పూల మాలలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఎంపిటీసీ చిరుమర్తి యాదయ్య.



ఈకార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు చిరుమర్తి ఏడుకొండలు, చిరుమర్తి అంజి, బోల్గూరి శివ , హరికృష్ణ, రవి,చింటూ తదితరులు పాల్గొన్నారు.

## క్యాట్ లెవెల్-2 పరీక్షలో శ్రీ చైతన్య విద్యార్థుల ఘన విజయం



**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** హుజూర్ నగర్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు క్యాట్ లెవెల్--2 పోటీ పరీక్షల్లో విశేష ప్రతిభ కనబర్చి ఘన విజయం సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ పోసాని వెంకటరమణారావు తెలిపారు. ఈ పరీక్షల్లో మొత్తం 46 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారని పేర్కొన్నారు.మ్యాట్ (మ్యాథ్స్ ఆప్టిట్యూడ్ టెస్ట్) విభాగంలో శ్రీవల్లి, చరిత, జగదీష్, గీర్వాణి అనే నలుగురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రూ.1000 నగదు బహుమతి, గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికెట్ పొందారని తెలిపారు.అదేవిధంగా చాట్ (కెమిస్ట్రీ ఆప్టిట్యూడ్ టెస్ట్) విభాగంలో నామ జోష్, శ్రీనిధి, సౌమ్యశ్రీ, ధీరజ్ సాయి, శాన్విక, చేతన్ శ్రీవత్సవ అనే ఆరుగురు విద్యార్థులు రూ.1000 నగదు బహుమతి, గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికెట్ సాధించారని వెల్లడించారు. మరో 36మంది విద్యార్థులు మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లు పొందారని చెప్పారు.ఈ సందర్భంగా పోటీ పరీక్షల్లో విజ యం సాధించిన విద్యార్థులను డీన్ ప్రేమ్ సాగర్, ఉపాధ్యాయులు ప్రియాంక, శ్రీనివాసరెడ్డి, రామకృష్ణారెడ్డి,గురవయ్య, హనుమ, మాలకొండయ్య, బత్తిని శ్రీనివాస్, గోవర్ధన్ గురువారం అభినందించారు.కఠినమైన పోటీ పరీక్షల్లో విజయం సాధించడానికి విద్యార్థుల కృషితో పాటు ఉపాధ్యాయుల సమిష్టి ప్రయత్నమే కారణమని ప్రిన్సిపల్ పోసాని వెంకటరమణారావు పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో ప్రతిభ చాటేలా విద్యార్థులు ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## సర్పంచ్‌కు సన్మానం

రామన్నపేట, మేజర్ న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం పలివాడ గ్రామ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్ గౌడ్ ను గౌడ యువజన సంఘం నాయకుల ఆధ్వర్యంలో



ఘనంగా సన్మానించారు వార్డు సభ్యులు దుర్వి హరిబాబు గౌడ్ ను శాలువాతో సత్కరించారు, ఈ సందర్భంగా గౌడ యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ, గౌడ కులస్తులు రాజకీయ చైతన్యం కలిగి రాజకీయంగా ఎదగాలని ఈ సందర్భంగా అన్నారు, వీరి వెంట పాల్గొన్నవారు, సుర్వి సత్యం గౌడ్, సూరి మల్లేష్ గౌడ్ సుర్వి లింగస్వామి, గౌడ్ సుర్వి రమేష్, గౌడ్ ,సుర్వి సురేష్ గౌడ్ , సుర్వి నవీన్ గౌడ్ , సుర్వి రాకేష్ గౌడ్, సుర్వి నవీన్ గౌడ్ ,సుర్వి మచ్చ గిరి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారక్క జాతరలో అన్నదానం



**పెన్ పహాడ్, మేజర్ న్యూస్:**మండల పరిధిలోని గాజుల మల్కాపురం లో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చిన ప్రజలకు దేవి రెడ్డి బ్రదర్స్ అన్నదాన కార్యక్రమాన్ని గాజుల మల్కాపురం గ్రామంలో ఏర్పాటు చేసినారు ఇట్టి అన్నదాన కార్యక్రమాన్ని గురువారం గ్రామ సర్పంచ్ నాతాల వెంకటరెడ్డి ప్రారంభించి ఆయన మాట్లాడారు అన్ని దానముల కన్నా అన్నదానం గొప్పదని సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చిన కొన్ని వేల మందికి అన్నదాన కార్యక్రమం చేపట్టడం ఎంతో పుణ్యఫలమని దేవి రెడ్డి బ్రదర్స్ కుటుంబాలను ఆ సమ్మక్క సారలమ్మ తల్లి ఆశీస్సులు కలిగి వారి కుటుంబాలు అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేవి రెడ్డి జానకిరామ్ రెడ్డి, ఆక్స్ఫర్డ్ టైలర్, ఆక్స్ దీవిరెడ్డి వీరారెడ్డి, సైదిరెడ్డి, లింగారెడ్డి ,వెంకటరెడ్డి, బండి రామకృష్ణారెడ్డి, బండి ఇంద్రసేనారెడ్డి , ఉప సర్పంచ్ సొంటి ఆంజనేయులు, దేవి రెడ్డి శ్రీనివాసరెడ్డి ,లక్ష్మారెడ్డి, సైదిరెడ్డి ,సతీష్ రెడ్డి, జగదీష్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి ,సాయికిరణ్ రెడ్డి, సందీప్ రెడ్డి, వినయ్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ప్రణీత్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి మానవత్వం చాటుకున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్:** నార్కెట్ పల్లి మండల గురువారం నాడు మండలంలోని బ్రాహ్మణవెల్లెంల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చొల్లేటి వెంకటాచారి అకాల మరణం చెందడంతో ఆయన కుటుం బానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, అనంతరం 50,000 రూపాయలు ఆర్థిక సహాయం రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నార్కెట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య ద్వారా పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పబ్బతి రెడ్డి వెంకటరెడ్డి,, మాజీ ఎంపీటీసీలు కోమటిరెడ్డి శ్రీనివాసరెడ్డి,బొడిగె నరసింహ, సర్పంచ్ చిరుమర్తి ధర్మయ్య, ఉప సర్పంచ్ నల్లబోతు సత్తయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె నరేందర్ రెడ్డి,కోమటిరెడ్డి కరుణాకర్ రెడ్డి, సోమనబోయిన యాదయ్య,కల్లూరి నర్సింహా మోదుగు శేఖర్ రెడ్డి,విశ్వనాథుల లక్ష్మి నారాయణ వార్డ్ మెంబర్లు బొడిగె మౌనిక స్వామి, సోమనబోయిన నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు టీచర్ నియమించాలని ధర్నా



మునుగోడు,మేజర్ న్యూస్: మండలంలోని పలివెల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వెంటనే తెలుగు ఉపాధ్యాయుని నియమించాలని కోరుతూ, గురువారం పలివెల గ్రామం చౌరస్తాలో బీసీ యువజన సంఘం, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రోడ్డు మీద నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా చేశారు.ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి గోపగోని ఉదయ్ కుమార్ మాట్లాడుతూ పలివెల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత మూడు నెలలుగా తెలుగు టీచర్ లేకపోవడం వలన విద్యార్థులు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇట్టి విషయంపై డీఈవో భిక్షపతిని పలుమార్లు కలిసి విన్నవించిన నిమ్మకు నీరెత్తినట్టుగా విద్యార్థులతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. విద్యార్థులకు ఎగ్జామ్స్ దగ్గర పడుతుండడంతో ఎవరికి చెప్పుకోలేని దీన స్థితిలో ఉన్నారని తొందరగా స్పందించి విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని తెలుగు టీచర్ నియమించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని వారు డిమాండ్ చేశారు.విషయం తెలుసుకొని గ్రామానికి వచ్చిన సంబంధిత అధికారులను పాఠశాలలో సుమారు మూడు గంటల పాటు హెడ్మాస్టర్ రూమ్ లో నిర్బంధం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్షులు చెరుకు సైదులు, ఏఐవైఎఫ్ మండల ఉపాధ్యక్షుడు గోసుకొండ మల్లేష్, సీపీఐ గ్రామ కార్యదర్శి ఆనగంటి నరసింహ , గ్రామ పెద్దలు నాయకులు మాధగోని మల్లయ్య, దాడి జితేందర్ రెడ్డి, కొండూరు మల్లికార్జున్, వరికుప్పల శంకర్, పంతంగి గోపాలు, గజ్జల నాగరాజు, నాతీ రమేష్, జెట్టి మల్లయ్య, గోసుకొండ రవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ శ్రీనివాస్‌ను సన్మానించిన మహమ్మద్



మిర్యాలగూడ, మేజర్ న్యూస్: మిర్యాలగూడ తహశీల్దార్ పారునంది శ్రీనివాస్ ని గురువారం భారత రాష్ట్ర సమితి మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ మహమూద్,మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మహమూద్ తహశీల్దార్ కు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్య క్రమంలో గ్రామపాలన అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఈద శ్రీనివాస్ అన్నారం గ్రామపాలన ఆదికారి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థుల నామినేషన్ దాఖలు

**గులాబీమయమైన మిర్యాల గూడ పట్టణ వీధులు**

**మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ ను మట్టి కరిపించాలి**

**మాజీ ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, నల్లమోతు సిద్ధార్థ**



మిర్యాలగూడ, మేజర్ న్యూస్:బీఆర్ఎస్ పార్టీ పురపోరుకు సమాయత్తమైంది. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో గులాబీ శ్రేణులు జోష్ లో ఉన్నాయి. మిర్యాలగూడ పట్టణంలోని 8, 19, 24, 28, 33 వార్డుల నుంచి బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులు గురువారం నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, మద్దతు దారులు, వార్డు ప్రజలు బీఆర్ఎస్ కార్యాలయానికి చేరుకోవడంతో పండుగ వాతావరణం నెలకొంది. డప్పు చప్పుళ్ళు, బైక్ ర్యాలీలతో బీఆర్ఎస్ కార్యకర్తలు పురరహదారులలో భారీ ర్యాలీ తీశారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులకు మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ మద్దతుగా నిలిచారు. నామినేషన్ పత్రాల దాఖలు కోసం సహకరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అభ్యర్థులకు ఆల్ ద బెస్ట్ చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులందరు వార్డు ప్రజల ఆశీర్వాదంతో బంపర్ మెజారిటీతో గెలుపొందాలని ఆకాంక్షించారు. మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలని సూచించారు.

## సీఎం కప్ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలి



నూతనకల్,మేజర్ న్యూస్: గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు నిర్వహించే సీఎం కప్ క్రీడలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు.గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో సీఎం కప్ క్రీడలను ప్రారంభించి మాట్లాడారు.క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.క్రీడాకారులు మండల స్థాయిలో జరిగే పోటీలలో ప్రతిభ కనబరిచి జిల్లా రాష్ట్రస్థాయిలో రాణించాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు,ఎంపీడీవో సునీత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి,సర్పంచులు మహేశ్వరం మల్లికార్జున్, గుగులోతు కృష్ణ నాయక్,జటంగి సరిత కృష్ణ, జటంగి నాగలక్ష్మిగణేష్,ఎంపీవో శశికళ, మండల విద్యాధికారి రాములు నాయక్,మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి,ఇరుగు కిరణ్ కుమార్,వ్యాయామ ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల బకాయి జీతాలు వెంటనే చెల్లించాలి

**సర్పంచుల పోరం మాజీ మండల అధ్యక్షుడు మిరియాల వెంకటేశ్వర్లు**



మునుగోడు,మేజర్ న్యూస్: గ్రామ పంచాయతీ కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని వెంటనే బకాయి జీతాలు వెంటనే చెల్లించాలనీ మునుగోడు సర్పంచుల పోరం మాజీ మండల అధ్యక్షుడు మిర్యాల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ప్రతినెలజీతాలు సక్రమంగా చెల్లించకుండా మూడు నుండి నాలుగు నెలలుగా బకాయిలు వస్తుండటంతో వారు దిక్కుతోచని పరిస్థితుల్లోకి వెళుతున్నారని ఆరోపించారు.కార్మికులకి సకాలంలోజీతాలు అందకపోవడంతోఆకలితో కడుపు మాడ్చుకునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల బకాయి జీతాలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు . నార్లెట్‌పల్లి సర్పంచ్ జేరిపోతుల పోతుల భరత్ , ఉప సర్పంచ్ శిరీష ప్రవీణ్ రెడ్డి , వార్డ్ మెంబెర్స్, పంచాయతీ సెక్రటరీ సుభాన్ ఉద్దీన్ ఐసిడిఎస్ సూపర్వైజర్ సరిత ,అంగన్వాడీ టీచర్స్ గ్రామ ప్రజలు ,ఆశ్రిత ఎన్జీవో సోషల్ వర్కర్ ఝాన్సీ, డిసీపీయూ సిబ్బంది రేవతి , అంగన్వాడి టీచర్స్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి



నార్కట్ పల్లి , మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నార్కట్ పల్లి,ఎల్లారెడ్డి గూడెం గ్రామాల్లో అశ్రిత స్వచ్ఛంధ సంస్థ–జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ ఆధ్వర్యంలో లైన్ డిపార్ట్మెంట్స్ సహకారం తో బాల్య వివాహల నిర్మూలన కొరకు ఏర్పాటు చేసిన "బాల్య వివాహవిముక్తు" ప్రచార రథాన్ని పల్లి పంచాయతీ లో సర్పంచ్ ,వార్డ్ సభ్యులు గ్రామ ప్రజలు, అంగన్వాడీ టీచర్స్ పోస్టర్స్ విడుదల చేయటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో నేటికీ ఇంకా బాల్య వివాహాలు జరుగుతున్నాయని వాటి నిర్మూలన కొరకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని బాల్యవివాహాలు జరగకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించ చేదుకు స్వచ్ఛంధ సంస్థలు, ప్రభుత్వం కృషి చేస్తున్నాయని సమాజంలో మరింత చైతన్యం తెచ్చేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న 100 రోజుల బాల్య వివాహ విముక్తు భారత్ కాంపెయిన్ లో భాగంగా "అశ్రీత సంస్థ- జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్" సహకారంతో"బాల్య వివాహవిముక్త్ రథయాత్ర"చేపట్టడం అభినందనీయమన్నారు.

## పిఆర్ టియు టిఎస్ డైరీ ఆవిష్కరణ



మాద్దులపల్లి, మేజర్ న్యూస్:మాద్దులపల్లిమండలకేంద్రంలోని ఎంపిడిఓ, తహశీల్దార్, కార్యాలయాలలో గురువారం ఎంపిడిఓ వంశీధర్, తహశీల్దార్ సరోజ పావనిలు పిఆర్‌టియు టిఎస్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ లను ఆవిష్కరించారు.కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ కత్తుల సైదులు,పిఆర్ టియు టిఎస్ మండల అధ్యక్షులు మద్దిరాల నిరంజన్ రెడ్డి, ప్రధానకార్యదర్శి సయ్యద్ రవూఫ్, కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు కార్లో, జిల్లా నాయకులు పద్మ,శేఖర్ రెడ్డి, భిక్షం,రమేష్ పాల్గొన్నారు.

## కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కల్లూరి దివ్యజ్యోతి, మురళీకృష్ణ



సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్: 36వ వార్డు గోపాలపురం నుండి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా కల్లూరి దివ్యజ్యోతి, మురళీ కృష్ణ గురువారం మున్సిపాలిటీ ఆఫీసులో నామినేషన్ వేశారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**కట్టంగూర్, మేజర్ న్యూస్:**అశ్రీత స్వచ్ఛంధ సంస్థ–జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ ఆధ్వర్యంలో లైన్ డిపార్ట్మెంట్స్ సహకారం తో బాల్య వివాహల నిర్మూలన కొరకు ఏర్పాటు చేసిన “బాల్య వివాహ విముక్తు” ప్రచార రథం కట్టంగూరు మండలం లోనీ కలి మేర, కట్టంగూర్, ముత్యాలమ్మ గూడెం, పామనగుండ్ల గ్రామాలలో సర్పంచ్ లు పోస్టర్స్ విడుదల చేయటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో నేటికీ ఇంకా బాల్య వివాహాలు జరుగుతున్నాయని వాటి నిర్మూలన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బాల్యవివాహాలు జరగకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించేదుకు స్వచ్ఛంధ సంస్థలు, ప్రభుత్వం కృషి చేస్తున్నాయని సమాజంలో మరింత చైతన్యం తెచ్చేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న 100 రోజుల బాల్య వివాహ విముక్తు భారత్ కాంపెయిన్ లో భాగంగా “అశ్రీత సంస్థ- జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్” సహకారంతో “బాల్య వివాహ విముక్త్ రథ యాత్ర” చేపట్టడం అభినందనందనీయమన్నారు.ఈ కార్యక్రమం లో కట్టంగూరు సబ్ ఇన్స్పెక్టర్ మునుగోటి రవీందర్, ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు, ఎంఈవో అంబటి అంజయ్య, కట్టంగూరు గ్రామ కార్యదర్శి అశోక్ ,



అశ్రీత ఎన్జీవో సోషల్ వర్కర్ ఝాన్సీ, డిసిపియు సిబ్బంది రేవతి, పోలీసు సిబ్బంది వెంకన్న, అనూష , మండలంలోని కలిమెరా, కట్టంగూర్, ముత్యాలమ్మ గూడెం, పామనకుంట్ల గ్రామలలో సర్పంచ్ , ఉప సర్పంచ్ లు, వార్డు మెంబెర్ లు, అంగన్వాడీ టీచర్స్ సూపర్వైజర్ పద్మావతి, శారద పాల్గొన్నారు.

# గ్రామీణ యువతలో క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకే సిఎం కప్ క్రీడలు

**మునుగోడు,మేజర్ న్యూస్:**గ్రామీణ యువతలో క్రీడా ప్రతిభను వెలికి తీసి, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రభుత్వంసీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తుందని మునుగోడు తహసీల్దార్ నెలపట్ల నరేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం కప్ 2 వ ఎడిషన్ క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయన్నారు. సీఎం కప్ క్రీడా పోటీలు గ్రామీణ యువతకు తమ ప్రతిభను ప్రదర్శిందుకు మంచి అవకాశం అన్నారు. క్రీడాకారులు క్రమశిక్షణ, ఐక్యతతో పోటీల్లో పాల్గొని విజయం సాధించాలి అని ఆకాంక్షించారు.ప్రభుత్వం యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు సీఎం కప్?ను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని, ప్రతి క్రీడాకారుడు ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి గంగుల యుగంధర్ రెడ్డి, ఎస్సై ఇరుగు రవి,మండల విద్యాధికారి తల మల్ల మల్లేశం, మునుగోడు సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్, కొంపల్లి సర్పంచ్ జీడీమడ్ల నిర్మల దశరథ, కిస్టాపురం సర్పంచ్ మాలుగు



శ్రీనివాస్, జమస్తాన్ పల్లి సర్పంచ్ అందుగుల నర్సమ్మ యాదయ్య, మునుగోడు పంచాయతీ కార్యదర్శి పి.రాజశేఖర్ రెడ్డి,పాఠశాల ప్రాదానోపాధ్యాయులు బాలప్రసాద్, పిఈటిలు కున్రెడ్డి సుధాకర్ రెడ్డి, విద్యాసాగర్, బాలరాజు, నాగమణి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# వాల్టా చట్టాన్ని ఉల్లంఘించి బోర్ పక్కన వేసిన బోరును సీజ్ చేయాలి

**మాడ్గులపల్లి, మేజర్ న్యూస్:**వాల్టా చట్టాన్ని ఉల్లంఘించి బోర్ పక్కన వేసిన బోరు ను సీజ్ చేయాలని మండల కేంద్ర మైన మాడ్గులపల్లి గ్రామానికి చెందిన రైతు దేవిరెడ్డి శంకర్ రెడ్డి ఆవేదనవ్యక్తంచేశారు. గురువారం తన వ్యవసాయ క్షేత్రం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాడ్గులపల్లి రెవిన్యూ శివారు సర్వేనెంబర్ 220 లో ఉన్నటువంటి పదిహేను ఎకరాలలో వ్యవసాయం సాగించుటకు గత 20 ఏళ్ల క్రితం మా నాన్న పోరు వేయాగ అదే బోర్‌తో వ్యవసాయాన్ని సాగుచేసుకుంటున్నట్లు తెలిపారు.మాకు తెలియ కుండా అక్రమంగా మా బోరుకు 10 ఫీట్ల దూరంలో మరో వ్యక్తి వాల్టా చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా బోర్ వేశారన్నారు. దీంతో పక్కనే ఉన్న మా బోరు నిలిచిపోవడంతో తనకు తీవ్ర నష్టం వాటిల్లి సాగుచేసిన వరి పంట నీరు అందక నిండిపోయే పరిస్థితి నెలకొంది అన్నారు. ఈ విషయమై బోరును సీజ్ చేయాలని స్థానిక తహశీల్దార్ కువినతిపత్రంఇవ్వడంజరిగిందన్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం బోరు వేసుకుంటే తనకేం అభ్యంతరం లేదని, అక్రమంగా



నా బోర్ దగ్గర బోర్‌వేయడంతో నా బోరు అడుగంటి పోయిందన్నారు. ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి తాను చేసిన ఫిర్యాదు మేరకు నిబంధనలకు విరుద్ధంగా వేసిన బోరును సీజ్ చేయాలని రైతు శంకర్ రెడ్డి కోరారు.

# కేసీఆర్‌కి నోటీసు అంటే తెలంగాణకే నోటీసు...!

**మర్రిగూడ, మేజర్ న్యూస్:** ఫోన్ టాపింగ్ పై మాజీ ఎంపీటీసీ ఊరిపక్క సరిత నాగేష్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసి, దశాబ్ద కాలం పాటు తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపిన చరిత్రాత్మక నాయకుడు కేసీఆర్? అని మాజీ ఎంపిటిసి అన్నారు. ఫోన్ ట్యాపింగ్, పేరిట కేసులు నమోదు చేసి నోటీసులు జారీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వపు సిగ్గుమాలిన, దిగజారిన రాజకీయ కక్ష సాధింపు చర్య అని ఆయన మండిపడ్డారు.తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన కేసీఆర్?పై రాజకీయ బురద చల్లే ప్రయత్నం సూర్యుడిపై ఉమ్మి వేసినట్టేనని, చివరకు అదే వారి ముఖానికే పడుతుందని హెచ్చరించారు. ఇది న్యాయపోరాటం కాదని, పూర్తిగా రాజకీయ ప్రతీకార భావంతో చేపట్టిన చర్యేనని స్పష్టం చేశారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ప్రజల తీర్పును తట్టుకోలేని పాలకుల భయాన్ని బట్టబయలు చేసే చర్యగా అభివర్ణించారు. తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించిన కేసీఆర్?పై నోటీసులు ఇవ్వడం అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని, రాష్ట్ర ప్రజల మనోభావాలను అవమానించడమేనని రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర స్పందన



వ్యక్తమవుతోందన్నారు. ప్రజాపాలన పేరుతో ప్రజలను నట్టేట ముంచుతున్న ఈ ప్రభుత్వానికి రాబోయే కాలంలో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని, ప్రజా తీర్పు తప్పదని ఆమె హెచ్చరించారు.

# చెట్లు నరికివేత పై వివరణ ఇచ్చిన సర్పంచ్





**అడ్డగూడూరు, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని గోవిందపురం గ్రామపంచాయతీ సర్పంచి బాలశౌరి విలేక రుల సమావేశంలో మాట్లాడుతూ నాపై వచ్చిన అసత్య ఆరోపణలను ఖండిస్తూ కొంతమంది కావాలనే నాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై నాకు ఎలాంటి సంబంధం లేదని పత్రిక ముఖంగా తెలియ జేశారు. ముందు ఉన్న చెట్లను తొలగించిన విషయంపై సర్పంచ్ బాలశౌరీని చెట్లు నరికివేత పై వివరణ కోరగా గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ఉన్న చెట్ల కొమ్మలను తొలగించమని మాత్రమే చెప్పినాను సిబ్బంది నాకు తెలియకుండానే చెట్ల వేర్లలో గ్రామపంచాయతీ నల్ల ఉన్నందున సిబ్బంది నాకు తెలియకుండానే చెట్లు నరికి వేయడం జరిగింది. దీనికి కొందరు పనిగట్టుకొని నాపైతప్పుడు ప్రచారం చేస్తున్నారు. సిబ్బందిని కూడా వివరణ కోరడంతో చెట్లు మురికి కాలువ పక్కనే చెట్లు ఉండడంతో చెట్ల వేర్లు మురికి కాలువ లోపటికి వెళ్లి మురికి కాలువ మొత్తం పగిలిపోవడం జరుగుతుందని అందువలనే చెట్లను తొలగించామని సిబ్బంది తెలిపారు అలానే చెట్ల వీర్ల మధ్యలోనే నల్ల కలెక్షన్ ఉండడంతో అందులో కూడుక పోయి ఉన్నందున గ్రామపంచాయతీకి నీరు రావడం లేదు అందుకని ఆ చెట్లు తొలగిస్తేనే మురికి కాలువ మరియు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని తొలగించాము అని సిబ్బంది తెలిపారు. కొంతమంది గ్రామస్తు లు తెలిపిన విషయంపై అడిగి తెలుసుకోగా వారు కూడా డ్రైనేజీ కాలువ పగిలిపోవడం చాలా ఇబ్బందిగా మారిందని వారు తెలియపరిచారు. ఇవి ఉండడం వల్ల గ్రామపంచాయతీ కార్యాలయం కూడా కనిపించకుండా ఉంటుందని వారు తెలిపారు అలానే వీటి ప్లేస్ లో మరో చిన్న మొక్కలను పెంచుతామని చెప్పారు.

# డప్పు కళాకారుడు అమరవరపు సతీష్‌కి సన్మానం



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి అమరవరపు పెద్ద బజార్ విమల కుమారుడు అమరవరపు సతీష్ గత కొన్ని సంవత్సరాలుగా అంతరించిపోతున్న తెలంగాణ మట్టి కళారూపం అయినా డప్పు కళారంగం లో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో నూతన ఒరవడికీ కృషి చేస్తూ మహిళకు డప్పు శిక్షణ ఇచ్చి సూర్యాపేట జిల్లాకీ కళారంగంలో తీసుకువచ్చారని బేతవోల్ సర్పంచ్ వట్టికూటి నాగన్న గౌడ్ కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇట్టిమల్ల ఏడుకొండలు. బెల్లంకొండ వీరయ్య గౌడ్, యరమళ్ళ వెంకటేశ్వర్లు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి కానుగు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సొంత గూటికి చేరిన మాజీ కౌన్సిలర్



**హాలియా, మేజర్ న్యూస్:** హాలియా పట్టణం, 6వ వార్డుకు చెందిన అన్నేపాక శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీని వీడి నేడు నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారికి ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కోటి రెడ్డి, మున్సిపాలిటీ ఎన్నికల సమన్వయకర్త తిప్పన విజయ సింహ రెడ్డి, రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మెన్ యడవల్లి విజేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సాధం సంపత్ కుమార్తో కలిసి గులాబీ కండువా కప్పి పార్టీ లోని ఆహ్వానించిన మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ .

# రౌడీ షీటర్లు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు

## డి.ఎస్.పి కొలను శివరాం రెడ్డి



నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ః నల్లగొండ పట్టణ పరిధిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లు , సస్పెక్ట్ షీటర్లు శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తప్పవని నల్లగొండ డి.ఎస్.పి హెచ్చరించారు. డి.ఎస్.పి కార్యాలయంలో గురువారం ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి కొలను శివరాం రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని డి.ఎస్.పి హెచ్చరించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, రౌడీ షీటర్లు ఎటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరించాలని,బైండోవర్ కేసులు నేర చరిత్ర కలిగిన ప్రతి ఒక్కరిని తహసీల్దార్ ఎదుట హాజరుపరిచి, వారి నుండి మంచి ప్రవర్తన కలిగి ఉంటామని బాండ్ రాయించుకోవడం జరుగుతుంది. బాండ్ నిబంధనలు ఉల్లంఘిస్తే, బాండ్ మొత్తాన్ని జప్తు చేయడంతో పాటు జైలు శిక్ష విధించబడుతుంది డీఎస్పీ తెలిపారు. రౌడీ షీటర్ల కదలికలపై పోలీసు శాఖ ప్రత్యేక నిఘా ఉంచింది. వీరు ఏ రాజకీయ పార్టీకి కొమ్ము కాయకూడదు, ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయకూడదు.కఠిన చర్యలు: ఎవరైనా శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే వారిపై పీడీయాక్ట్ ప్రయోగించడంతో పాటు, అవసరమైతే జిల్లా బహిష్కరణ వేటు వేయబడుతుం దని డి.ఎస్.పి స్పష్టం చేశారు.కుటుంబాల భవిష్యత్తు మీ పాత పద్ధతులు మార్చుకొని, సత్ప్రవర్తనతో జీవించాలని, లేదంటే మీ కుటుంబాలు ఇబ్బందుల పాలవుతాయని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐలు, రాఘవ రావు, రాజ శేఖర్ రెడ్డి ఎస్సైలు సైదులు, సతీష్, గోపాల్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి: జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** ఎన్నికల నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. .గురువారం చౌటుప్పల పట్టణంలోని పురపాలక కార్యాలయం ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను, హెల్ప్ డెస్క్, కంట్రోల్ రూమ్ లను ఆయన పరిశీలించారు. నామినేషన్ కౌంటర్లు హెల్ప్ డేస్కు భద్రత ఏర్పాట్లు మౌలిక సదుపాయాలు వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ప్రతి నామినేషన్ పత్రాన్ని నిశితంగా పరిశీలించాలని సూచించారు.నామినేషన్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ బందోబస్తును సమీక్షించారు. నామినేషన్ ప్రక్రియ జాగ్రత్తగా చేయాలని ఇలాంటి జాప్యం జరగకుండా పారదర్శన్ నిర్వహించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు.కార్యక్రమంలో పుర కమిషనర్ గుత్తా వెంకట్రాంరెడ్డి, కుర మేనేజర్ శ్రీధర్ రెడ్డి, రెవెన్యూ అధికారి అంజయ్య, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు పుర సిబ్బంది పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు గ్రామానికి నిరంతరం కృషి చేస్తా



**మునుగోడు,మేజర్ న్యూస్:**మౌలిక వసతుల కల్పనకు గ్రామానికి నిరంతరం కృషి చేస్తానని కాశవారిగూడెం సర్పంచ్ బొల్లం రమేష్ యాదవ్ అన్నారు. గురువారం మండలంలోనికాశవారి గూడెం గ్రామంలో మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన 15 ఎల్ఈడి వీధి లైట్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా అవసరాలను గుర్తించి స్పందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ అభివృద్ధిలో భాగంగా ఏర్పాటు చేసిన వీధి లైట్ల వల్ల గ్రామ ప్రజలకు రాత్రి వేళల్లో భద్రత మరింత పెరుగుతుందని, రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జానీ భాష, వార్డు సభ్యులు షేక్ హుస్సేన్ సాబ్, షేక్ అహ్మద్, గ్రామ నాయకులు బొల్లం సతీష్, షేక్ యాకూబ్, కాసిం, జమాల్, నాగ షరీఫ్, మదర్ సాబ్, ముక్తిన్, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకంతో కుస్తీపట్టు.. ఫలితాలు కొట్టు..!



**మర్రిగూడ ,మేజర్ న్యూస్:** పుస్తకంతో కుస్తీ పట్టి ఫలితాలు కొట్టాలని మండల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్ అన్నారు.గురువారం పి ఆర్ ఆర్ ఫౌండేషన్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో ఎర్రగండ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత ఐదు సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం పి ఆర్ ఆర్ ఫౌండేషన్ వారు ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని ఈ మెటీరియల్ ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే అనుభవజ్ఞులైన రాష్ట్రస్థాయి విషయ నిపుణులచే సులభమైన పద్ధతిలో తయారు చేయబడిందని పేర్కొన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అనంతరం స్టడీ మెటీరియల్ గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్ చేత ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాలతి పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్ క్రీడలు

## తాసీల్దార్ లాలూనాయక్

పెన్‌పహాడ్,మేజర్ న్యూస్ః



గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తుందని తాసీల్దార్ లాలూ నాయక్, పెన్?ప?హాడ్? సర్పంచ్ ఒగ్గు రవి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ క్రీడలను వారు ప్రారంభించి మాట్లాడారు. పల్లెలోని యువత, విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంపొందించుకోవాలని, దీనివల్ల శారీరక దృఢత్వంతో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా లభిస్తుందన్నారు. అలాగే తాము ఎంచుకున్న క్రీడల్లో కష్టపడి రాణిస్తే పల్లె స్థాయి నుండి ప్రపంచ స్థాయి ఛాంపియన్లుగా ఎదుగొచ్చన్నారు. సీఎం కప్ క్రీడ?ల ద్వారా ప్రభుత్వం యువతకు, విద్యార్థులకు క్రీడా ప్రతిభను ప్రదర్శించుకునే గొప్ప వేదికను కల్పిం చిందన్నారు.ముందుగా మండల స్థాయిలో మూడు రోజులపాటు అథ్లెటిక్స్, ఫుట్?బాల్, కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ తదితర అంశాల్లో పోటీలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన జట్లను జిల్లా పోటీలకు ఎంపిక చేస్తారు. అక్కడా ప్రతిభ చూపితే రాష్ట్ర స్థాయిలో అవకాశం కల్పిస్తారని వెల్లడించారు. గ్రామీణ క్రీడాకారులకు వారి ప్రతిభను ప్రదర్శించేందుకు సీఎం కప్ చక్కటి వేదిక అవుతుందని కావునా స?ద్వినియోగం చేసుకుని స?త్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జానయ్య, ఎస్ఐ కాస్త?ల గోపి కృష్ణ, ఎంఈఓ నకిరేకంటి రవి, సూర్యాపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తూముల భుజంగా రావు, కార్యదర్శి నాగరాజు, ఒగ్గు కిరణ్, పీఈటీలు ప్రమీల, నాగలక్ష్మి, శ్రీను పాల్గొన్నారు.

# ప్రతి మొక్క జాగ్రత్తగా చూడాలి



**మర్రిగూడ ,మేజర్ న్యూస్:** ప్రతి మొక్కను జాగ్రత్తగా చూడాలని మేటి చందాపురం సర్పంచ్ పదం రవి అన్నారు. గురువారం గ్రామంలో ఆయన నర్సరీ పనులను ప్రారంభించి మాట్లాడారు. అనంతరం నర్సరీలో విత్తనాలు మొలకెత్తి విధానం గురించి కూలీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి సహకరించాలి

## సర్పంచ్ గుడిసె రామకృష్ణ



**చివ్వేంల.మేజర్ న్యూస్ః** ఇంటి యజమాని తమ ఇంటి పన్ను సకాలంలో చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ గుడిసె రామకృష్ణ గ్రామస్తులకు సూచించారు గురువారం మండల పరిధిలోని ఉండ్రుగొండ గ్రామంలో ఇంటి పన్ను వసూళ్లు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు గ్రామస్తులకు అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ తమ తమ ఇంటి పన్నులను చెల్లించాలని చూసించారు 100% పన్ను వసూలు దిశగా పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ దయాకర్,గ్రామ పంచాయతీ కార్యదర్శి రామ్ కోటి,గ్రామస్థులు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ ఫామ్స్ దాఖలు ఎలా చేయాలి?,, హెల్ప్ డెస్క్ సూచనలు



**హాలియా, మేజర్ న్యూస్ః** నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ హాలియా మున్సిపాలిటీలో రెండవ సాధారణ ఎలక్షన్స్ మున్సిపాలిటీలు మరియు మున్సిపల్ కార్పొరేషన్ -2026 లకు సంబంధించిన నామినేషన్ ఫామ్స్ దాఖలు చేయుటకు ఎలా నింపవలెను అనే విషయాలను హెల్ప్ డెస్క్ మున్సిపాలిటీ హాలియా యందు సూచనలు చేస్తున్న హెల్ప్ డెస్క్ సిబ్బంది ఈ కార్యక్రమంలో ముచ్చర్ల శ్రీనయ్య ఎంఈవో అనుముల , టీవోటీ లు మద్దెల ప్రసాద్ , మంచు కంటి మధుసూదన్ , మారేపల్లి శ్రీనివాసాచార్యులు ఎఆర్వో, అనుముల మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.